క్లుప్తంగా

79 పొగాకు బేళ్లు కొనుగోలు

పొదిలి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం 79 బేళ్లు కొనుగోలయ్యాయి. వేలంలో రైతులు మొత్తం 107 బేళ్లను ఉంచగా వాటిలో 21 బేళ్లు నో బిడ్ కాగా, వివిధ కారణాలతో మరో 7 బేళ్లను తిరస్కరించారు. మిగిలిన బేళ్లను 7 కంపెనీల ప్రతినిధులు కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.280 కాగా, కనిష్ట ధర రూ.272 పలికిందని వేలం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్ తెలిపారు.

ఏపీటీఎఫ్ సదస్సును విజయవంతం చేయాలి

బేస్తవారిపేట: గిద్దలూరులో ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న ఏపీటీఎఫ్ ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు హరిబాబుల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్వీ ప్రసాద్ కోరారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతా హాజరై సభను విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అయ్యప్ప ఆలయంలో అన్న సంతర్పణ



భక్తులకు భోజనం వడ్డిస్తున్న సేవకులు

పొదిలి: స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అన్న సంతర్పణ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మెట్టు వెంకటరెడ్డి, బచ్చలకూరపాడు సర్పంచ్ మెట్టు రమణమ్మ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ముందుగా ఉభయదాతలతో ఆలయ పూజారి మురళీ కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో రామాపురం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి



సంఘ రాష్ట్ర అధ్యక్షుడితో సమావేశమైన నాయకులు

మార్కాపురం: రాష్ట్రంలోని వాల్మీకి, బోయల చిరకాల కోరిక అయిన ఎస్టీల్లో చేర్చేందుకు ప్రభుత్వం, నాయకులు కృషి చేయాలని మహర్షి వాల్మీకి పోరాట సమితి మార్కాపురం అధ్యక్షుడు, న్యాయవాది భూపని కాశయ్య విజ్ఞప్తి చేశారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోరుపత్తి కొండన్న మార్కాపురం వచ్చిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చే విషయంపై శ్రద్ధ చూపాలనివిజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండ్ల అచ్చయ్య, బొగెం కాటంరాజు, ఎస్.మల్లికార్జున్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మానవత కార్యాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



సంస్థ ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న వెంకట నారాయణ

పొదిలి: స్థానిక దర్శి రోడ్డులోని గోశాల పక్కన నిర్మిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయ భవన నిర్మాణానికి ఆ సంస్థ డైరెక్టర్ కాటూరి వెంకట నారాయణ(పెద్దబాబు) రూ.1,10,116 విరాళం అందజేశారు. బుధవారం కార్యాలయంలో కమిటీ సభ్యులకు చెక్కు అందించారు. ఈ సందర్భంగా పెద్దబాబును సంస్థ కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.యల్లమందారెడ్డి, పొదిలి కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బండి అశోక్, కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, ప్రతినిధులు భవానీ శ్రీనివాసరావు, తాడికొండ వెంకటరావు, వెంకటేశ్వరరెడ్డి, బాజీ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

‘జార్జి’లో క్లౌడ్ ఇంజినీరింగ్‌పై వర్క్‌షాప్



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

మార్కాపురం: స్థానిక డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం క్లౌడ్ ఇంజినీరింగ్‌పై వర్కుషాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల హెచ్ఓడీ డాక్టర్ సాధునాయక్, హైదరాబాద్‌కు చెందిన వివ్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ డైరెక్టర్లు నాగరాజేష్, శ్రీకాంత్, మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందన్నారు. జావా, ఏబీడీ ఫీచర్స్, రియల్ టైమ్ జాబ్ ఆప్షన్స్, ఆర్కిటెక్చర్, ఏడబ్ల్యూఎస్ టెక్నాలజీ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజాబాబు, డీన్ మస్తానయ్య తదితరులు మాట్లాడుతూ.. టెక్నాలజీలో వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు.



చినారికట్లలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల, నాయకులు



మార్కాపురం : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



కంభంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

పేదలకు అండ వైఎస్సార్ సీపీ జెండా



మార్కాపురం : వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాంబాబు, నాయకులు

- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- మార్కాపురంలో ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దిన వేడుకలు

మార్కాపురం టౌన్: పేదలకు అండగా నిలిచి ఆదుకునేది వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భవించి 15 ఏళ్లు అయిన సందర్భంగా బుధవారం స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ సంక్షేమ పాలన వైఎస్ జగనన్న హయాంలో సాకారమైందన్నారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ఎదుర్కోనన్ని సవాళ్లు, దాడులను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచి పోరాడిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోయినా జగనన్నకు తోడుగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్క హామీ అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ పొల్యూషన్‌బోర్డు మాజీ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, మాజీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మెన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, బుశ్శెటి నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసులు, గాయం శ్రీనివాసరెడ్డి, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు కంది ప్రమీలారెడ్డి, లయోలా చెంచిరెడ్డి, పత్తి రవిచంద్ర, బొగ్గరపు శేషయ్య, పత్తి కృష్ణ, మందటి మహేశ్వరరెడ్డి, ఉత్తమ్‌కుమార్, బూదాల సతీష్, కరీంబాషా, సోషల్ మీడియా రఫీ, విశ్రాంత ప్రిన్సిపల్ ధర్మానాయక్, డీవీ రెడ్డి, రమణారెడ్డి, ఏడుకొండలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని చినారికట్ల, కొనకనమిట్ల, నాగంపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చినారికట్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, జిల్లా పార్టీ విభాగం కార్యదర్శులు చిరుగూరి కోటేశ్వరరావు, నాగం ప్రసాద్, ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వర్‌రెడ్డి, సీసీకెఆర్ శ్రీనివాసులరెడ్డి, పకీర్‌రెడ్డి, బైరెడ్డి కొండారెడ్డి, సైకం రమణారెడ్డి, పునుగోటి అంజిరెడ్డి, సర్పంచ్‌లు పిన్నిక పిచ్చయ్య, విడగొట్టు అంజయ్య, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి పెదవెంకటరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్లు కె.బ్రహ్మారెడ్డి, టంగుటూరి వెంకటరావు, సానికొమ్ము కాశిరెడ్డి, తాతిరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



రాచర్లలో స్వీట్లు పంపిణీ చేస్తున్న మురళీకృష్ణ, పార్టీ నాయకులు



పొదిలిలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



కొమరోలులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వెంకటనాయుడు

జగనన్న పాలన మళ్లీ రావాలి

కొమరోలు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మళ్లీ రావాలని జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకటనాయుడు ఆకాంక్షించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత సీఎం వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయని, అలాంటి పరిపాలన మరోసారి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్ మౌలాలి, ఎంపీటీసీ సభ్యుడు షేక్ సుబాని, నాయకులు రవికుమార్, చల్లగొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కంభం: స్థానిక కందులాపురం కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఒంగోలులో వైఎస్సార్ సీపీ యువత పోరు కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, సర్పంచులు బత్తుల తిరుపాలమ్మ(రజని), మహబూబ్ పీరా, రసూల్, పెద్దకోటేశ్వరరావు, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, అర్ధవీడు మాజీ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీలు ఆనంద్, రఫీ, నాగరాజు, సయ్యద్ సలీం, రామ్మూర్తి, నాయకులు సాంబశివారెడ్డి, శివారెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: స్థానిక జంక్షన్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచాయన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంగ్లీషు మీడియం విద్య, కార్పొరేట్ స్థాయిలో బడులను తీర్చిదిద్దడం, రూ.25 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులను అందించడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: పొదిలిలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెదబస్టాండ్ సెంటర్‌లో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి ఆ పార్టీ పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం యువత పోరు ధర్నా పోస్టర్ ప్రదర్శించి ఒంగోలు తరలివెళ్లారు. కార్యాక్రమంలో గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, ఫిరోజ్, సింగరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అశోక్, మహబూబ్ బాషా, జాకీర్, కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాచర్ల: మండల కేంద్రమైన రాచర్లలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఏలం మురళీకృష్ణ అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత రాచర్ల బస్‌స్టాండ్ సమీపంలో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, ఆకవీడు ఎంపీటీసీ నందం రవి, ఆకవీడు మాజీ సర్పంచ్ సూర పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు పల్నాటి మహబుబ్‌పీరా, నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడు యల్లా చంద్రమోహన్, సిద్ధిభైరవేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త మదిరె శ్రీరంగారెడ్డి, నాయకులు బద్దెటి ప్రవీణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, మబ్బు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అనుమలవీడు గ్రామంలో బుధవారం రాత్రి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బద్దెటి ప్రవీణ్‌కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు పల్నాటి మహబుబ్ పీరా, మబ్బు ప్రభుదాస్, సొంటం నెమలిరెడ్డి, పిన్నబోయిన రామారాజు తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీకి ప్రజలల్లో విశేష ఆదరణ ఉందని ఆ పార్టీ నాయకుడు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ ఆవిర్భాం దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాచర్ల గేటు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఒంగోలులో యువత పోరు కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యర్రం వెంకటరామిరెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షుడు సూరేపల్లె వెంకటరావు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ సేవాదళ్ దిలీప్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు నూర్‌బాషా, పోలెపల్లె శివ, పాలుగుళ్ల సుబ్బారెడ్డి, సునిల్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, సూరేపల్లె రామక్రిష్ణ, కన్నా తదితరులు పాల్గొన్నారు.



గిద్దలూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తర్లుపాడులో కేక్ కట్ చేస్తున్న మురారి, ఎంపీపీ భూలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు

తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిరా హనుమారెడ్డి పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడచిన తొమ్మిది నెలలుగా రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీ పాలనలో పేదల సంక్షేమం, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా వేధించడాన్ని తప్పుబట్టారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు రామిరెడ్డి, పి.వరాలు, కాశయ్య, వెంకటరెడ్డి, ఎంపీటీసీ రమేష్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సాదం వీరయ్య, పార్టీ నాయకులు డి.భాస్కర్‌రెడ్డి, షేషయ్య, కె.రామకృష్ణా రెడ్డి, అబ్దుల్ పఠాన్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మునగపాడు చౌడమ్మ తిరునాళ్ల

కొనకనమిట్ల: మండలంలోని మునగపాడులో చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్లను గురువారం నుంచి వేడుకగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏటా ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజున చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయానికి రంగులు వేసి సుందరంగా అలంకరించారు. గురువారం పగలు పూజలు, నైవేద్యాలు సమర్పించి, తెల్లవారు జామున అమ్మవారికి జ్యోతి ఉత్సవం నిర్వహిస్తారు. తిరునాళ్లకు పరిసర గ్రామాల ప్రజలతో పాటు విజయవాడ, గుంటూరు, వినుకొండ, మార్కాపురం ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. అమ్మవారిని ఆత్మసాక్షిగా పూజించి కోర్కెలు కోరితే తప్పక నెరవేరుతాయని భక్తుల నమ్మకం. గురువారం రాత్రికి వైఎస్సార్ సీపీ, టీడీపీ నేతల ఆధ్వర్యంలో 7 విద్యుత్ ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

మునగపాడు తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

కొనకనమిట్ల: గురువారం మునగపాడులో చౌడమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం మునగపాడులో పర్యటించిన ఆయన ఆలయ పరిసరాలు, విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు. ప్రభలు ఏర్పాటు చేసే ఇరుపార్టీల నాయకులతో మాట్లాడి ప్రశాంతంగా తిరునాళ్ల జరిగేందుకు కృషి చేయాలన్నారు. డీఎస్పీ వెంట పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ఎస్సై రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

జంగిల్ క్లియరెన్స్ పనులు

మునగపాడు గ్రామంలో, బస్టాండ్ ప్రాంతాల్లో సర్పంచ్ సిద్దానబీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమలు చేపట్టారు. చౌడమ్మతల్లి ఆలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లచెట్లను తొలగించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. మాజీ సర్పంచ్ గర్రె కుసుమకుమారి శ్రీనివాసులు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చంద్రశేఖర్ అన్నారు.



చౌడేశ్వరి అమ్మవారి మూలవిరాట్

తూకమే కాదు దుకాణమే మోసం!

సాక్షి ఎఫెక్ట్..

బేస్తవారిపేట: మండల కేంద్రమైన బేస్తవారిపేటలో రేషన్ బియ్యం పంపిణీ సమయంలో కేజీ రాయి పెట్టి తూకం వేస్తూ కార్డుదారులను మోసగించిన డీలర్.. మరో అక్రమానికి పాల్పడిన విషయం బుధవారం వెలుగుచూసింది. బేస్తవారిపేటలోని రేషన్ దుకాణం-3 డీలర్ బియ్యం తూకంలో మోసానికి పాల్పడుతూ కార్డుదారులను బెదిరిస్తున్న తీరుపై ‘మా తూకం ఇంతే’ శీర్షికన బుధవారం ‘సాక్షి’లో ప్రచురించిన కథనానికి పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించారు. దీంతో మరో మోసం బట్టబయలైంది. వాస్తవానికి బియ్యం తూకంలో మోసానికి పాల్పడింది బేస్తవారిపేటలోని తేరు బజార్‌లో ఉన్న రేషన్ డీలర్. కానీ షాప్ నంబర్-3 అని బోర్డుపై ఉందన్న కారణంతో తూనికలు కొలతల శాఖ అధికారులు శింగరపల్లిలోని రేషన్ దుకాణానికి వెళ్లారు. బేస్తవారిపేటలోని దుకాణంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రచురించినా అధికారులు మాత్రం మరో ప్రాంతంలో తనిఖీకి వెళ్లడం గమనార్హం. తేరు బజార్‌లోని డీలర్ షాప్ నంబర్-3 అని తప్పుడు బోర్డు ఏర్పాటు చేసినా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు గుర్తించలేదు.

శింగరపల్లిలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన పొదిలి తూనికలు కొలతలశాఖ ఇన్స్పెక్టర్ మోహిసీన్, సిబ్బంది నారాయణ, రమేష్.. సరుకుల పంపిణీ తీరుపై కార్డుదారులను ప్రశ్నించగా అంతా బాగుందని జవాబిచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులను ‘సాక్షి’ ప్రశ్నించగా ‘షాప్ నంబర్-3ని తనిఖీ చేయాలని ఉన్నతాధికారులు చెబితే వచ్చామ’ని బదులివ్వడం కొసమెరుపు. తప్పుడు బోర్డు పెట్టడమే కాకుండా తూకంలో మోసానికి పాల్పడిన డీలర్‌పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి

పొదిలి: రైతులకు రాయితీపై పనిముట్లు అందిస్తున్నట్లు దర్శి ఏడీఏ కె.బాలాజీ నాయక్ తెలిపారు. బుధవారం కంభాలపాడు, నందిపాలెం గ్రామాల్లో ఏఓ జైనులాబ్దిన్, ఉద్యాన విస్తరణాధికారి బి.ధనలక్ష్మితో కలిసి రైతులతో మాట్లాడారు. మండలంలో ఇంకా 2507 మంది రైతులు గుర్తింపు సంఖ్య పొందాల్సి ఉందన్నారు. పాల్గొన్నారు

మార్కాపురం: మండలంలోని మాల్యవంతునిపాడు, కొలభీమునిపాడు గ్రామాల్లో రైతులకు సస్యరక్షణ చర్యల గురించి ఏఓ డి.శ్రీనివాసులు వివరించారు. లోతు దుక్కులు చేసుకోవాలని, పచ్చిరొట్ట విత్తనాలు సాగు చేయాలని చెప్పారు.

కొనకనమిట్ల: రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని ఏఓ ప్రసన్న రంగలక్ష్మి సూచించారు. ఈ మేరకు బుధవారం రేగుమానిపల్లి, వెలిగండ్ల గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. రాయితీలు, భూ ఆధారిత చెల్లింపులు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా వర్తించాలంటే గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని స్పష్టం చేశారు.

బేస్తవారిపేట: కంది, పప్పుశనగ సాగు చేసిన రైతులు వీఏఏల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏడీఏ సూచించారు. మోక్షగుండం, పందిళ్లపల్లెలో ఏఓ జక్కం మెర్సీ, ఉద్యాన వనశాఖ అధికారిణి డి.శ్వేత, వీఏఏ సరస్వతితో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్నలో యాజమాన్య పద్ధతులను వివరించారు.

గిద్దలూరు రూరల్: రైతులు పంట మార్పిడి ప్రయోజనాలను గుర్తించి వ్యవసాయం కొనసాగించాలని ఏఓ విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. మండలంలోని వెల్లుపల్లె, అంబవరం గ్రామాల్లో రైతులకు సాగులో సలహాలిచ్చారు. భూమిలో ఒకే పంట వేయడం వల్ల దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని చెప్పారు.

కొమరోలు: మట్టి నమూనా పరీక్షల ఆధారంగా రైతులు ఎరువులు వాడాలని ఏఓ రాజశ్రీ తెలిపారు. మండలంలోని దద్దవాడ, తాటిచెర్లలో రైతులతో ఆమె మాట్లాడుతూ.. మట్టి నమూనాలను గట్ల పక్కన, చెట్ల నీడలో, నీరు నిల్వ ఉండే ప్రదేశంలో, కుంటల్లో తీయరాదని చెప్పారు.

రాచర్ల: ఈ క్రాప్ జాబితాను సోషల్ ఆడిట్ కోసం రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు ఏఓ షేక్.అబ్దుల్ రఫీక్ తెలిపారు. మండలంలోని సోమిదేవిపల్లె, గంగంపల్లె గ్రామాల్లో రైతులతో ఆయన మాట్లాడారు. జాబితాను సరిచూసుకోవాలని రైతులకు సూచించారు.

స్కూల్ శానిటేషన్ వర్కర్ల వేతనాలు పెంచాలి



ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

గిద్దలూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ల వేతనం పెంచాలని సీఐటీయు నాయకుడు టి.ఆవులయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శానిటేషన్ వర్కర్లు చాలీచాలని జీతంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీస వేతనం పెంచాలని కోరారు. మండలంలో సుమారు 75 మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వారికి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. రిజిస్టర్‌లో సంతకాలు పెట్టించుకోవడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్, వాచ్‌మెన్‌ల సంఘం నాయకులు షాబీర, మల్లీశ్వరి, రాధా, జహీరా, సీఐటీయూ నాయకుడు థామస్ తదితరులు పాల్గొన్నారు.

మసీదులో సీసీ కెమెరాల ధ్వంసం

కంభం: కందులాపురం పంచాయతీ పరిధిలోని బిలాల్ మసీదులో మంగళవారం సాయంత్రం ఓ యువకుడు మసీదులోని సీసీ కెమెరాలు, మానిటర్, హార్డ్‌డిస్క్‌ను ధ్వంసం చేశాడు. మసీదు ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని సైతం చించేశాడు. యువకుడి దుశ్చర్యపై మసీదు కమిటీ సభ్యులు మంగళవారం అర్ధరాత్రి సమయంలో కంభం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు.